

దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2017-2018

శ్రీ హేమలంబ నామ సంవత్సర రాశీ ఫలితాలు

మీకు ఉచితంగా అందిస్తున్న వారు

www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology)




# 2017-2018 శ్రీ హేమలంబ నామ వృషభరాశి రాశి ఫలితాలు



**ఆదాయం: 02 రాజపూజ్యం : 07 వ్యయం : 08 అవమానం : 03**

మీ జన్మనక్షత్రం కృత్తిక 2,3,4 పా॥ రోహిణి 1,2,3,4 పా॥మృగశిర 1,2వ పా॥లలో ఒకటి అయిన మీది వృషభరాశి

మీ పేరులోని మొదటి అక్షరం “ఈ,ఊ,ఏ,ఓ,వా,వీ,వు,వె” అను అక్షరములలో ఒకటి అయినచో మీది వృషభరాశి

శ్రీ హేమలంబ నామ సంవత్సరం వృషభరాశి వారికి అంత అనుకూలంగా వుండదు. కార్యమార్గంలో కష్టనష్టాలు, ఆరోగ్య భంగములు, చేపట్టిన ఉద్యోగ వృత్తి వ్యాపారాలలో చికాకులు, అవాంఛిత స్థానచలనము, సంసార జీవనంలో కలతలు, కోర్టు తగాదాలు, మానసిక అశాంతి బాధించును. విదేశీ ప్రయత్నాలు లాభించును. ప్రభుత్వ రంగంలో వ్యాపారములు చేయువారికి లాభించును. గతంలో వాయిదా పడిన దూరప్రాంత ప్రయాణములు పూర్తి అగును. ఈ సంవత్సరం ఇతరులకు హామీలు ఇచ్చుట, భాగస్వామ్య వ్యాపారములు చేయుట మంచిదికాదు. వ్యసనముల వలన ధీర్ఘకాలిక సమస్యలను ఎదుర్కొందురు.

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో వృషభరాశి వార్కి గురువు సంవత్సర ప్రారంభం నుండి 12-సెప్టెంబరు-2017 వరకూ అనుకూలమైన ఫలితాలను కలిగించును. సంతాన సంబంధ శుభమును, సంతానం వలన సౌఖ్యతను, అభివృద్ధిని కలుగచేయును. ఎదిగిన సంతానం చక్కటి స్థితిలో స్థిరపడును. 13-సెప్టెంబరు-2017 తదుపరి గురువు శుభఫలితాలను ఇవ్వడు. ఆర్ధికంగా తీవ్ర వ్యయమును, ఋణములను, స్వఆరోగ్య సమస్యలను, కుటుంబ కలహములను కలుగచేయును.

సంవత్సర ప్రారంభం నుండి 20-జూన్-2017 వరకూ వృషభరాశి వారికి శని వలన వృదా వ్యయము తమ కష్టార్జితాన్ని బంధువులకు, స్నేహితులకూ వినియోగించెదరు. ఖర్చు విషయంలో జాగ్రత్త వహించాలి. 21-జూన్-2017 నుండి 26-అక్టోబరు-2017 వరకూ శని వృషభరాశి వారికి వైవాహిక జీవనంలో అవసవ్యతలు ఏర్పరచును. జీవిత భాగస్వామితో తగాదాలు, భాగస్వామి తరపు బంధువుల వలన సమస్యలు ఎదుర్కొందురు. ధనాదాయం బాగుండును.

సంవత్సర ప్రారంభం నుండి 17-ఆగష్టు-2017 వరకూ వృషభరాశి వారు రాహువు వలన భూసంబంధ లేదా గృహ సంబంద వ్యయమును మాతృ వర్గీయులకు నష్టమును, అధిక శ్రమను కలుగచేయును. శరీర సౌఖ్యం తక్కువగా ఉండును. 18-ఆగష్టు-2017 నుండి రాహువు వృషభరాశి వారికి మంచి ఫలితాలను ఇచ్చును. భాతృవర్గం వలన సహకారమును, వారి వలన అభివృద్ధి ఏర్పడును. సంవత్సరం అంతా కేతువు వృషభరాశి వారికి అనుకూలమైన ఫలితాలనే కలిగించును. సంవత్సరం చివరి 6 నెలలలో పితృ వర్గీయులకు ఆరోగ్య సమస్యలను, తన్మూలక ఆర్ధిక వ్యయమును ఏర్పరచును.

**ఏప్రిల్ 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈనెలలో ధనాదాయం బాగుండును. వృత్తి వ్యాపారములలో ఉత్సాహం లాభపూరిత వాతావరణం. జీవిత భాగస్వామి మూలకంగా లాభములుఉండును. ప్రధమ వారంలో గృహంలో మార్పులు, పుణ్యక్షేత్ర సందర్శన. ద్వితీయ మరియు తృతీయ వారంలో ఆకస్మిక వివాదములు, సమయం వృధా, అనవసర ఖర్చులు. వృత్తి వ్యాపారాలలో ఆదాయం సామాన్యం. తీసుకొన్న నిర్ణయాలలో మార్పులు. ఉద్యోగ జీవనం సామాన్యం. ఈనెలలో 28,29,30 తేదీలు మంచివికావు.


All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com


శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)


డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



**మే 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈనెలలో ధనాదాయం సామాన్యం. గృహంలో సంతోషములు. స్త్రీ సంతోషములు బంధువులు మిత్రుల వలన సహకారములు. ఆశించిన కార్యము లందు విజయం. శుభకార్య సంబంధ వ్యయం. 20వ తేదీ తదుపరి జీవిత భాగస్వామి సాహాయ సహకారములు. సంతాన ప్రయత్నాలలో విజయం. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో విజయం. ఈ నెలలో 3,8,9,16 తేదీలు నూతన ప్రయత్నాలకు అనుకూలమైనవి. 2,11,19,21,29 తేదీలు మంచివి కావు. కష్టంతో కార్యములుపూర్తి.

**జూన్ 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈనెలలో కుటుంబంలో కొద్దిపాటి ఘర్షణలు సభ్యుల మధ్య మాట కలవదు. స్త్రీ సంబంధ వివాదాములలో చిక్కుకుందురు. వృత్తి వ్యాపారములు బాగునానే ఉండును. దూరప్రాంత ప్రయాణములు. కోర్టు వ్యవహారములలో అననుకూలత. నిరుద్యోగులకు ఈ మాసం అంత అనుకూలమైనదికాదు. శ్రమతో కూడిన అభివృద్ధి ఉండును. మాయామోహముల వలన నష్టపోవు సూచన. ఈనెలలో 7 నుండి 13వ తేదీ మధ్య ప్రయాణములు చేయుట మంచిదికాదు.

**జూలై 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈనెలలో ఆశించిన స్థాయిలో లాభములు ఏర్పడును. నూతన వాహన లేదా గృహ ప్రయత్నములు లాభించును. స్తంభించిన వ్యాపార వ్యవహారములు తిరిగి ప్రారంభం అగును. నూతన స్థల సందర్శన. ద్వితీయ వారంలో కార్యగతి అనుకూలంగా ఉండును. మంచి మాటలతో వ్యవహారములు పూర్తి చేయుదురు. తృతీయ వారంలో మాతృవర్గం సహకారంతో వివాహ ప్రయత్నములు లాభించును. 18 నుండి 24వ తేదీల మధ్య ఉద్యోగ మార్పు ప్రయత్నాలు ఫలించును.

**ఆగష్టు 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈనెలలో ఉద్యోగ జీవనంలో స్థాన చలనం, పితృ వర్గీయుల ఆదరణ ప్రేమ పొందుదురు. మిత్రుల వలన లాభం. ప్రథమ వారంలో భాగస్వామ్య వ్యాపారములు విజయవంతమగును. నూతన కాంట్రాక్టులు, పనులు లాభించును. అవివాహితులకు శుభవార్త. తృతీయ వారంలో ధైర్య సాహసములు పెరుగును. ఇతరులకు ఇచ్చిన ముఖ్య వస్తువు లేదా ధనం తిరిగి వచ్చుట కష్టం. ఈనెలలో 4,9,17,20,26 తేదీలు మంచివికావు.

**సెప్టెంబరు 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో వ్యాపారాదులలో జయం, ధనప్రాప్తి. ఉద్యోగ జీవనంలో అనుకూలమైన మార్పులు. వృత్తి వర్గం వారికి ధనలాభం. ద్వితీయ వారం సామాన్యం. తృతీయ వారంలో కుటుంబంలో మానసిక అశాంతి. జీవిత భాగస్వామితో ప్రతికూలత. అనారోగ్యములకు ధనవ్యయం. దూరప్రాంత లేదా విదేశీ నివాస ప్రయత్నములు ఫలించును. ఈ మాసంలో బంధు మిత్రులతో జాగ్రత్తగా వ్యవహరించుటమేలు. ఈనెలలో ప్రథమ ద్వితీయ వారములు మంచివి

**అక్టోబరు 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో ఆదాయంలో తగ్గుదల, ఆశించిన స్థాయిలో ధనలాభం ఏర్పడదు. వ్యాపార రంగంలో ధననష్టములకు అవకాశములు కలవు. మిత్ర వర్గమునకు సంబంధించిన ఒక అశుభవార్త. ఉద్యోగ జీవనంలో మార్పులకు అవకాశం లభించదు. సంతాన ప్రయత్నములు మాత్రం కలిసి వచ్చును. చక్కటి సంతాన ప్రాప్తి. 10వ తేదీ తదుపరి నూతన శిక్షణలు పొందు అవకాశం. మాసాంతంలో నూతన వ్యవహారములు వాయిదా వేసుకొనుట మంచిది. ఒక పర్యాయం శనికి తైలాభిషేకం జరిపించిన మంచిది.

All rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com









**నవంబరు 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో గత మాసములోని బాధలు తొలగును. ఒత్తిడి తగ్గును. ప్రథమ మరియు ద్వితీయ వారములలో శత్రువిజయం. జీవనంలో ఉన్నతిని ఆశించవచ్చు. స్త్రీ సంతాన సంబంధమైన చికాకులు శుభకార్య ప్రయత్నాలు లాభించును. మాసాంతంలో స్థిరమైన ఆలోచనలుచేయుట కష్టముగా ఉండును. ముఖ్యంగా 13 నుండి 22వ తేదీ మధ్యకాలం అనుకూలంగా లేదు. 23వ తేదీ నుండి పరిస్థితులలో అనుకూలమైన మార్పులు ఈ మాసంలో నిత్యం నవగ్రహ స్తోత్రములు చదువుట మంచిది.

**డిశెంబరు 2017 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో కళత్ర వర్గం వారితో సంతోషకరమైన వాతావరణం. నూతన వ్యక్తుల పరిచయాలు లేదా నూతన వస్తువుల అమరిక. వివాహాది ప్రయత్నాలలో కదలిక. ఆదాయం సామాన్యం. రాజకీయవర్గంలోనివారికి అవమానములు. భూసంబంధ లావాదేవీలు లాభించును. తృతీయ వారం నుండి గృహంలో శుభకార్య సంబంధమైన వ్యయం. వ్యయములకు అవసరమగు ధనం లభించును. మాసాంతములో చేయు ప్రయాణాలు లాభించును. విందు వినోదములు.

**జనవరి 2018 వృషభరాశి ఫలితాలు:**

మాస ప్రారంభంలో సొంత మనుష్యులతో వివాదములు. అనారోగ్య సూచన. రక్తసంబంధ దోషములు. తలచిన కార్యములు ఆటంకములను కలిగించినా చివరికి పూర్తి అగును. వృధా వ్యయములు. 16వ తేదీ నుండి పరిస్థితి అనుకులించును. విద్యార్ధులకు, విదేశీ విద్య కొరకు ప్రయత్నించు వారికి తృతీయ వారం నుండి మంచి కాలం ప్రారంభం అగును. కార్యమార్గంలో చిన్న చిన్న ఆటంకములు ఉన్నప్పటికీ వ్యవహార విజయం ఉండును. మాసాంతంలో ఆనందమయ సమయం.

**ఫిబ్రవరి 2018 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఎదురగును. షేర్ మార్కెట్లో పెట్టు బడులు పెట్టినవారికి నష్టములు. ద్వితీయ వారంలో దూరప్రాంతము నుండి ఒక అశుభవార్త. గృహ వాతావరణం అశాంతిని కలిగి ఉండును. మాస మధ్యంలో ఖర్చులు అధికంగా ఉ ండును. కోర్టు వ్యవహారములలో అనుకూల ఫలితాలు చివరి వారంలో దైవదర్శన, ఒంటరితనం. కళాకారులకు లాభించును. విద్యార్ధులు శ్రమించవలెను. అన్యవిషయాలపై శ్రద్ధ చూపించును. ఈనెలలో 2,6,7,15,29 తేదీలు మంచివికావు.

**మార్చి 2018 వృషభరాశి ఫలితాలు:**

ఈ మాసంలో కూడా కొద్దిపాటి కష్టములు ఎదురగును. ఒకపర్యాయం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనం చేసుకొనుట మంచిది. ఆరోగ్య మందగమనం ఆందోళన కలిగించును. తృతీయవారం నుండి ఆహార అలవాట్లు, వ్యసనాల పట్ల జాగ్రత్త అవసరం. ఈనెలలో 23,24,27,29 తేదీలలో నూతన కార్యములు, వివాహము కొరకు చేయు ప్రయత్నములు లాభించును.

శుభం

All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com